ప్రజాశక్తి

శుక్రవారం 25 అక్టోబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







'జ్యోత్స్న జ్ఞాపకాలు...'లో సిద్ధార్థ కళాశాల విద్యార్థులు కళాప్రదర్శన

అందరిలోనూ జ్యోత్స్న జ్ఞాపకాలే...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళా సాధికారతకు, సమానతకు ఉద్యమించిన జ్యోత్స్నకు పలువురు నివాళులర్పించారు. ఆమెతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో గురువారం "జ్యోత్స్న జ్ఞాపకాలతో..." కార్యక్రమం జరిగింది. ఈనెల 8న రాజస్థాన్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో అమరావతి బాలోత్సవ్ కమిటీ కార్యదర్శి, తరుణీతరంగాలు ప్రధాన కార్యదర్శి, సేఫ్ వ్యవస్థాపకురాలు గుళ్లపల్లి జ్యోత్స్న మరణించారు. ఆమె జ్ఞాపకాలను పంచుకునేందుకు ఎంబివికె, అమరావతి బాలోత్సవం, సేఫ్, ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యు, పిఒడబ్ల్యు, తరుణితరంగాలు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జన శిక్షణా సంస్థాన్, స్పృహాప్తి ఆర్గనైజేషన్, భారత మహిళా మండలి, నిర్భయ కాంత్రి మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలుత జ్యోత్స్న చిత్రపటానికి ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్.పుణ్యవతి పూలమాలవేసి నివాళులర్పించారు. జోత్స్న భర్త, ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్., కుమారుడు సుంకర అనీష్, ఆమె సోదరుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సురేంద్ర తదితరులు నివాళులర్పించారు. సేఫ్, తరుణీతరంగాలు ద్వారా జ్యోత్స్న నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ఆమెకు నివాళులర్పిస్తూ పివిపి సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆలోచన రేకెత్తించాయి. నగరంలోని పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ప్రముఖులు పాల్గొని జ్యోత్స్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కళాకారులు పాటలు ఆలపించారు. ప్రముఖ చిత్రకారుడు గిరిధర్...జ్యోత్స్న చిత్రపటాన్ని సుంకర రాజేంద్రప్రసాద్‌కు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్.పుణ్యవతి


(మిగతా 2లో)

ఎట్టకేలకు పచ్చజెండా

❁ఎనిమిదేళ్ల తర్వాత రాజధాని రైల్వే లైనుకు ఆమోదం ❁అమరావతి ప్రాంతవాసుల్లో హర్షాతిరేకాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దాదాపు ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అమరావతి రైల్వే లైనుకు ఎట్టకేలకు కేంద్ర మంత్రివర్గం గురువారం పచ్చజెండా ఊపింది. 2016-17 బడ్జెట్లో ఈ లైను నిర్మాణానికి ప్రతిపాదించారు. అయితే అప్పట్లో రైల్వేశాఖ తయారు చేసిన డిపిఆర్ ప్రకారం డబుల్ ట్రాక్ నిర్మాణానికి రూ.2685 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. అంతేగాక రాజధాని గ్రామాల్లో జనసాంద్రత పెరగడం లేదని, అందువల్ల ఇప్పటికిప్పుడు రైళ్లు నడిపితే నష్టాలు వస్తాయని రైల్వేశాఖ అధికారులు 2017లో లెక్కలు గట్టారు. ఏడాదికి రూ.600 కోట్ల మేర నష్టం వస్తుందని, ఈ నష్టంలో సగం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అంతేగాక రాజధాని గ్రామాల పరిధిలో మొత్తం 686 ఎకరాల భూములను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అయితే నష్టం విషయంలో సగం సొమ్ము భరించేందుకు అప్పట్లో టిడిపి ప్రభుత్వం ఆసక్తి చూపలేదు. ఈనేపథ్యంలో 2016-17 నుంచి మూడేళ్లపాటు ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించింది. ఈ ప్రాజెక్టును సజీవంగా ఉంచేందుకు ప్రతి ఏటా బడ్జెట్లో లక్ష రూపాయలు కేటాయించిన రైల్వేశాఖ... మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో దాదాపు 8 ఏళ్ల తర్వాత రైల్వే లైనుకు పచ్చజెండా ఊపింది. ఈఏడాది బడ్జెట్లో రూ.2,245 కోట్లు కేటాయించింది. ఈమేరకు గురువారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి ఎపి రాజధాని అమరావతి గ్రామాలను కలుపుతూ నంబూరు వరకు కొత్త లైను ఏర్పాటుకు ఆమోదించారు. ఈ లైను ద్వారా అటు హైదరాబాద్, ఇటు చెన్నై, హౌరా, బెంగుళూరు మార్గాలకు అనుసంధానం చేస్తారు. దీంతో అమరావతి నుంచి దేశంలోని అన్ని మార్గాలకు రైల్వే కనెక్టవిటీ ఏర్పాటు అవుతుందని చెబుతున్నారు. అమరావతి రైల్వే లైను నిర్మాణంతో దక్షిణ, ఉత్తర, మధ్య భారత్‌తో అనుసంధానం ఏర్పడుతుంది. అమరావతి స్థూపం, ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వరస్వామి ఆలయం, ధాన్యబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి రవాణా వసతి మెరుగుపడుతుంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను కూడా ఈ లైనుకు అనుసంధానం చేయనున్నారు. విజయవాడ-కాజీపేట మార్గాన్ని (మిగతా 2లో)



రైల్వేలైను మ్యాప్

రూ.2245 కోట్లు కేటాయింపు : డిఆర్ఎం రామకృష్ణ

రాజధాని అమరావతి ప్రాంతంలో నూతనంగా రైల్వే లైను నిర్మాణానికి గురువారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిందని గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి ఎపి రాజధాని అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం లభించిందన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈరైల్వే లైను నిర్మాణం పూర్తయితే దేశంలోని అన్ని ప్రాంతాలకు అమరావతితో అనుసంధానం ఏర్పడుతుందన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లా నంబూరుకు కొత్త లైను ఏర్పాటవుతుందన్నారు. ఈ లైను నుంచి అటు హైదారాబాద్, ఇటు చెన్నై, బెంగుళూరు, హోరా లైన్లకు అనుసంధానం ఏర్పడుతుందన్నారు. రాబోయే కాలంలో రాజధాని ప్రాంతంలో ఏర్పాటు అయ్యే పరిశ్రమలు, విద్యా, వైద్య సంస్థలకు ఈ లైను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైల్వే లైను ఏర్పాటుకు కష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర వంతెన నిర్మించాల్సి ఉందన్నారు. తొలిదశలో రూ.2,245 కోట్లతో 57 కిలో మీటర్ల రైల్వేలైన్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు 19 లక్షల పనిదినాలతో వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని డిఆర్ఎం తెలిపారు.




మీడియాతో మాట్లాడుతున్న డిఆర్ఎం ఎం.రామకృష్ణ

రోడ్ల మరమ్మతులకు సన్నాహాలు

- కాంట్రాక్టర్లకు వర్క్ ఆర్డర్లు
- 45 పనుల విలువ రూ.13.95 కోట్లు
- డిసెంబర్‌కు పూర్తి చేయాలని లక్ష్యం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

అధ్వానంగా తయారైన రహదారులు భవనాలశాఖ (ఆర్అండ్‌బి) రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తొలిదశలో జిల్లాలో మొత్తం వర్కుల్లో 25 శాతం పనులకు ఆమోదం తెలిపింది. డిసెంబర్ చివరినాటికి మరమ్మతులు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో కృష్ణాజిల్లాలోని స్టేట్ హైవేలు, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లకు టెండరు ప్రక్రియను ఆర్అండ్‌బి అధికారులు పూర్తి చేశారు. 68 కిలో మీటర్ల స్టేట్ హైవేల (ఎస్‌హెచ్)పై 13 ప్యాచ్ వర్కులకు రూ.3.95 కోట్లు, 170 కిలో మీటర్ల మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు (ఎండిఆర్)పై 32 పనులకు రూ.10.80 కోట్ల విలువైన వర్కు ఆర్డర్లను ఇచ్చింది. మొత్తం రూ.14.75 కోట్ల విలువైన పనులు డిసెంబర్‌లోపు చేయడానికి ఆర్అండ్ బి జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు.



ప్రమాదకరంగా ఉన్న కంకిపాడు - గుడివాడ రోడ్డు

రెండో విడత ప్రతిపాదనలు ఇలా

జిల్లాలో 1500 కిలో మీటర్లకుపైగా ఆర్అండ్‌బి రహదారులు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఈ రహదారులకు కనీస మరమ్మతులు చేయలేదు. ఈనేపథ్యంలోనే తొలిదశలో చేపట్టే పనులతోపాటు జనవరిలో రెండో విడత 176 కిలోమీటర్ల ఎస్‌హెచ్‌ల్లో 49 పనులకు రూ.7.34 లక్షలతో, 255 కిలోమీటర్ల ఎండిఆర్ రోడ్లపై 170 పనులకు రూ.22 కోట్లకు ప్రతిపాదనలు పంపారు. ఈ రోడ్లు కాకుండా పూర్తి స్థాయిలో 180 కిలో మీటర్లు పూర్తి స్థాయిలో రహదారులు నిర్మించాల్సి ఉంది. 40 పనులకు వర్కులకు రూ.70 కోట్లతో ప్రతిపాదనలు చేశారు.

ప్రమాదకరంగా రహదారులు

ఆర్అండ్‌బి రహదారుల మరమ్మతులకు నోచుకోకపోవడంతో అడుగుకో గొయ్యితో దర్శనమిస్తున్నాయి. అవనిగడ్డ - కోడూరు, కంకిపాడు - గుడివాడ, పామర్రు - మొవ్వ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ రహదారులపై వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. తొలిదశలో చేపట్టే 25 శాతం పనులు సకాలంలో పూర్తి చేయడంతోపాటు మిగిలిన రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

కృష్ణా డిఆర్‌ఒగా రోహిణి, డిఇఒగా రామారావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా రెవెన్యూ అధికారిగా పి.రోహిణి ని యమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో రీజినల్ జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రోహిణిని కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న కె.చంద్రశేఖర రావు జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కృష్ణా డిఇఒగా పి.వి.జె.రామారావు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిగా పి.వి.జె. రామారావును నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యాశాఖాధికారుల బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న రామారావును కష్ణా జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులయ్యారు. ప్రస్తుతం కష్ణా జిల్లా విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న తాహెరా సుల్తానాను విద్యాశాఖ డైరెక్టరెట్లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



నూతన డిఇఒ రామారావు

శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్ జెల్లి విల్సన్ అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ

ఆదర్శ మాజీ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ జయంతి, వర్ధంతి సభలను తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన అందరికీ ఎస్ఆర్ శంకరన్ మెమోరియల్ కమిటీ (విజయవాడ) కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి జెల్లి విల్సన్ గురవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఐఎఎస్ అధికారులు, అనధికారులు, రాజకీయ, ప్రజా సంఘాల నేతలు, గిరిజనులు, దళితులు, వెనుకబడిన కులాలు, మైనార్టీలు, మహిళలు, పేదవర్గాల వారు పెద్దఎత్తున పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

బాణసంచా దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ



దీపావళి సందర్భంగా నగరంలో బాణా సంచా దుకాణాల ఏర్పాటు చేసేందుకు లైసెన్స్ కలిగిన వ్యాపారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29 నుండి 31వ తేదీ వరకు లేబర్ కాలనీలో స్టేడియం కోసం కేటాయించిన స్థలంలో, అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో దుకాణాలు ఏర్పాటు చేసుకొనేందుకు విక్రయదారులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈనెల 24 నుండి 28వ తేదీ వరకు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆఫీస్ పని దినాల్లో దరఖాస్తులు పొందవచ్చని పేర్కొన్నారు. ఈనెల 28న మధ్యాహ్నం 3 గంటలకు దరఖాస్తుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా దుకాణాలు కేటాయిస్తామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

ఎట్టకేలకు పచ్చజెండా

కలుపుకొని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం వద్ద నూతన రైల్వే లైను ప్రారంభం అవుతుంది. అలాగే ఈ మార్గంలో మోటుమర్రి నుంచి విష్ణుపురంనకు వయా జగ్గయ్యపేట మీదుగా ఇప్పటికే ఒక లైను ఉంది. ఈలైనుకు కూడా అనుసంధానం చేస్తారు. ఎర్రుపాలెం నుంచి పెదాపురం, చిన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపల్లి, వడ్లమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరు, నంబూరు వరకు కొత్త లైను ఏర్పాటవుతుంది. ఈమార్గంలో చిన్నారావుపాలెం నుంచి వడ్లమాను వరకు బ్రిడ్జిని ఏర్పాటు చేస్తారు. అలాగే నంబూరు నుంచి గుంటూరు మీదుగా నల్లపాడు, నర్సరావుపేట మార్గంతో అనుసంధానం అవుతుంది. మరో వైపు నంబూరు నుంచి కృష్ణాకెనాల్ మీదుగా విజయవాడకు, విజయవాడ నుంచి ఇతర ప్రాంతాలకు అనుసంధానం చేస్తారు. మరోవైపు నల్లపాడు నుంచి బిబినగర్ లైనుకు అనుసంధానం చేయనున్నారు. విజయవాడ నుంచి విశాఖ-హౌరా, మచిలీపట్నం పోర్టుకు లైనుతో అనుసంధానిస్తారు. మొత్తం మీద దాదాపు 8 ఏళ్ల తర్వాత ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్టాలెక్కడంతో అమరావతి ప్రాంత వాసుల్లో హర్షాతికేరాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు సంబంధించి భూసేకరణ చేపట్టేందుకు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ ప్రత్యేక అథారిటీగా నియమితులయ్యారు.

అందరిలోనూ జ్యోత్స్న జ్ఞాపకాలే...

బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్టు నుండి ఎ.సంధ్య, స్నృహాప్తి నుండి భారతీదేవి, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ కె.విద్యాకన్నా, నిర్భయ క్రాంతి అధ్యక్షులు, రత్నలక్ష్మీ, పూర్ణ హార్ట్ ఇనిస్టిట్యూట్ నుండి డాక్టర్ నీరజ, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణ, ప్రముఖ రచయిత్రి కె.సత్యవతి, స్విమ్మింగ్ ఛాంపియన్ విజయశ్రీ గుప్తా, సేఫ్ నుండి కుమారి, సిద్ధార్థ బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ శేషశ్రీ, బిఎస్ఎన్ఎల్ నుండి రమాదేవి, ఆంధ్రా ఆర్ట్స్ నుండి గోళ్ల నారాయణరావు, ఎల్ఐసి నుండి ఎం.వి.సుధాకర్ తదితరులు మాట్లాడారు.

రాజధానిలో తొమ్మిది రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూ సమీకరణ పథకంలో భూములిచ్చిన రైతులకు చెందిన రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సిఆర్‌డిఎ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం రాజధాని గ్రామాల్లో తొమ్మిది రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసిందని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. ఇప్పటివరకు రిటర్నబుల్ ప్లాట్లు అందుకోని రైతులకు విజయవాడలోని సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలో చేపట్టిన ఈ - లాటరీ కార్యక్రమం రెండవ రోజు గురువారం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సౌకర్యవంతంగా అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసిందని అదనపు కమిషనర్ చెప్పారు. లాటరీలో ప్లాట్లు పొంది ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందుకున్న వారం రోజుల లోపు సంబంధిత రిజిస్ట్రేషన్ కేంద్రాలకు వెళ్లి రైతులు రిజిస్ట్రేషన్ క్రతువును పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ - లాటరీకి హాజరైన రైతులకు అదనపు కమిషనర్ నేతత్వంలో ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు తొలుత ట్రయల్ రన్ వేసి తరువాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టారు. ఈ - లాటరీలో ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా గ్రామ సర్వేయర్లను నియమించామని చెప్పారు. చివరి రోజు జరిగిన ఈ - లాటరీ తొమ్మిది గ్రామాలకు సంబంధించి 71 మంది రైతులకు 98 నివాస, 72 వాణిజ్య ప్లాట్లను అందజేశారు. కార్యక్రమంలో సి ఆర్ డి ఎ ల్యాండ్స్ డైరెక్టర్ బి ఎల్ ఎన్ రాజ కుమారి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వి డేవిడ్ రాజు, జి భీమారావు, కె స్వర్ణమేరి,జి సాయి శ్రీనివాస నాయక్, తహసీల్దార్ అరుణాదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



పత్రాలు అందజేస్తున్న సిఆర్ డిఎ అదనపు కమిషనర్

నేటి నుండి పశుగణన

ఎన్‌టిఆర్ ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 25 నుంచి 21వ జాతీయ పశుగణన ప్రక్రియ జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తెలిపారు. అత్యంత కచ్చితత్వంతో గణాంకాల నమోదుకు అధికారులు, సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఇన్చార్జి కలెక్టర్ నిధి మీనా గురువారం నగరలోని జేసీ క్యాంపు కార్యాలయంలో పశు గణన వాల్‌పోస్టర్లు, నియమావళి పుస్తకాలను ఆవిష్కరించారు. గణనకర్తలకు ట్రావెలింగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ 20 మండలాలు, పట్టణ ప్రాంతాల్లో నాలుగు నెలలపాటు పశుగణన జరుగుతుందన్నారు. ఇందుకోసం 241 మంది పశుగణనకర్తలు, 47 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణనకర్తను కేటాయించామని తెలిపారు. జిల్లాలోని 7,02,900 కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతోపాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

త్వరలో స్టాం వాటర్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం : ఎంపి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కషి చేస్తున్నామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ గురునానక్ కాలనీలోని గురుద్వార్ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇటీవల మంత్రి నారాయణ త్వరలో ఎల్.అండ్ టి కంపెనీ రాబోతున్నట్లు చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ చలసాని రమణ పాల్గొన్నారు.



ట్రాఫిక్ రద్దీపై పోలీసు అధికారులతో చర్చిస్తున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

నగరంలో ట్రాఫిక్ రద్దీపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం విఎంసి ప్రధాన కార్యాలయంలో గల తన ఛాంబర్లో ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ట్రాఫిక్ అంశాలపై సమావేశం నిర్వహించారు. నగరంలోని ప్రధాన జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు, ఇతర ట్రాఫిక్ సమస్యలను పోలీస్ అధికారులు ఆయనకు వివరించారు. నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, ట్రాఫిక్ నియంత్రణకు, ప్రజల శ్రేయస్సుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏడిసిపి ప్రసన్నకుమార్, పోలీసు ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, బాల మురళీకష్ణ, రమేష్, చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం గుర్రాజుపాలెం గ్రామానికి చెందిన ముప్పిడి పద్మావతి W/o వెంకటేశ్వరరావు. నాకు జి.కొండూరు మండలం గుర్రాజుపాలెం గ్రామంలో ఆర్. ఎస్. నెంబర్ 42/5 దాఖల య. 48 ట్లు భూమి కలదు. మైలవరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు నంబరు. 919/1993గా రిజిస్టర్ పొంది ఉన్నాను. సదరు రిజిస్టర్ ఒరిజినల్ దస్తావేజు తీసుకొని జిరాక్స్ నిమిత్తం గుర్రాజుపాలెం నుండి ఆటోలో జి.కొండూరు వెళ్తుండగా మార్గమధ్యంలో పోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఫోన్ నెంబర్- **6304033393** కు తెలుపగలరు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA.
O.S.NO.152/2022

Between:
Valluri Nirmala Kumari. ...Plaintiff.
AND
Sri Ramakrishna Rice Mill company,
Rep by its Managing Partner,
Sri. Muppavarapu Hemanth Kumar,
and 12 others. ...DEFENDANTS.
To
Sri Ramakrishna Rice Mill company,
Rep by its Managing Partner,
Muppavarapu Hemanth Kumar,
S/o. Late Chowdary,
R/o.D.N.11-146, M. G. Road,
Ashok Nagar, Vijayawada.

Please take notice that the plaintiff filed above suit against the Defendants for Partition cum permanent injunction before this Hon'ble court and the same is posted to 11.11.2024 for your appearance. The Hon'ble Court ordered to appear before this court on 11.11.2024 at 10.30 a.m. either personally or through Advocate and file objections if any. Otherwise the matter will be decided exparte order against you.

(By Order of the Court)

Vijayawada,
Dt.21.10.2024

G.V.N.N.S.N.MURTHY,
K. PRAKASHA RAO,
ADVOCATES,
Krishnalanka, Vijayawada-13,
N.T.R. District. Ph No.9395111156.

నోటీసు
మహారాజశ్రీ మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.81/2022

Between:
Mullapudi Ravi Kumar,S/o.Jonh Subbarao,
R/o.Door no.5-153/A, Dondapadu Village,
Thulluru Mandala, Guntur District
..... Plaintiff
And
Davuluri Malayadri. S/o.Malakondaiah,
R/o. Sarva Siksha Abhiyan State
Project Officer, Anjiya Tower,
Ibrahim Patnam, Krishna District.
...Defendant
To
D. Davuluri Malayadri, S/o.Malakondaiah,
R/o. Sarva Siksha Abhiyan State Project Officer, Anjiya Tower, Ibrahim Patnam, Krishna District.

పై నంబరు దావా లో డిఫెండెట్స్ అనే మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపు నిమిత్తమ శ్రీ కోర్టు వారు సమన్స్ నోటీసు పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు డిఫెండెట్ అయిన మీకు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయనునిది. ది. 26-11-2024వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున, సదరు తేదీన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఆక్షేపణలు తెలుపు కొనవలేను. లేనిచో పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 26-11-2024.
ఉదయం 10-30 ని॥లకు
మంగళగిరి, **ఎన్.రజనీ**
26-11-2024 **ప్లెయిన్టిఫ్ తరుపున న్యాయవాది**
మంగళగిరి, సెల్: 6305698056

వేలం ప్రకటన
IN THE COURT OF THE PRINCIPLE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: GUDIVADA
E.P.No. 47/2023 IN O.S.No. 391 / 2022

బిట్వీన్:-
రావులపాటి ఖగరాజవాహనుడు, S/o. శోభనాద్రి, హిందువు, 46 సం॥లు, హోటల్ వ్యాపారం, నివాసం: మోటూరు గ్రామం, గుడివాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా. ...డి. హెచ్.ఆర్.
మరియు
కాటూరి ఏడుకొండలు, S/o. గోవర్ధన్, హిందువు, వయస్సు 39 సం॥, నివాసం: దొండపాడు గ్రామం. గుడివాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా. ...జె.డి.ఆర్.

ఈ నెంబరులో జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని పై నెంబరు ఇ.పి. బాకీ మరియు ఖర్చులు వగైరాల నిమిత్తము ది. 18-11-2024 వ తేదీన ఉదయం 10.30 గం॥లు లగాయితు పై కోర్టు వారి ఎదుట వేలము వేయబడును. కావలసిన వారు వేలము పాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

షెడ్యూలు

Agricultural land an exent of Ac.1.00 cents in R.S.No.146 situated at Sarigolvepalli Village, Gudivada mandal, within the Sub-Registry of Gudivada, Krishna District: The J.Dr. is having 1/4th share in the property

BOUNDARIES:
East: Land of Katuri Sivaji
South: Land of Katuri Bhaskara Rao
West: Jalamandala Kodu Panta Kaluva
North: Land of Kolli Subrahmanyam

డి.హెచ్.ఆర్ విలువ సుమారు రూ.25,00,000/- per acre
అమీనా విలువ: రూ.4,00,000/-

ఈ నెంబరులోని షెడ్యూలు దాఖల స్థిరాస్థికి గుడివాడ సబ్ రిజిష్టారు ఆఫీసు నందు ది.01-01-1981 టు 31-12-1982 వ తేదీ వరకు ఇ.సి. తీసుకోవడం అయినది. ఇ.సి. దాఖలా ఎంట్రీ ప్రకారం కాటూరి గోవర్ధనరావు, యశోద గార్ల పేర దాసరి పిచ్చయ్య అనే గోపాలకృష్ణయ్య వ్రాయించి యిచ్చిన క్రయ దస్తావేజు. కాటూరి గోవర్ధనరావు, యశోద గార్ల తదనంతరం జె.డి.ఆర్.కు 1/4వ వంతు వాటా సంక్రమించి వారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండియున్నది. కావున ఫ్రీగా వేలం కావచ్చును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వేలం తేదీ: 18-11-2024.

ఇట్లు
డి.వీరయ్య,
అడ్వకేట్, గుడివాడ.

మద్యం షాపు వద్దని మహిళల నిరసన



ఘంటసాలలో నిరసన తెలియజేస్తున్న మహిళలు, స్థానికులు



చల్లపల్లిలో...

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాల నుంచి మల్లంపల్లి వెళ్లే రోడ్డులో పాత సంత బజారు రోడ్డు వద్ద మద్యం షాపు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం షాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా చుట్టుప్రక్కల ప్రజలు గళం విప్పారు. షాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా మద్యం షాపు ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద స్థాయిలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గకు, మొవ్వ ఎక్సైజ్ సిఐ వరాలరాజులకు చుట్టుపక్కల ప్రజలు ఊరి చివరకు షాపును మళ్లించాలని వినతి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామం చివర్లో మద్యం షాపులు ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీలో తీర్మానం చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బందిగా, నిత్యం రద్దీగా ఉండే సత్రం సెంటర్ నుండి అంబేద్కర్ నగర్ వరకు ఎక్కడా మద్యం షాపులు ఏర్పాటు చేయకుండా చూడాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నందం రోజా, అరజా లోకేశ్వరి, కౌతరపు చందన, కౌతరపు నాగలక్ష్మి, కౌతరపు ఉమాదేవి, దావు లక్ష్మీ నాంచారమ్మ, సురేష్, నందం నరసింహారావు, తుమ్మలచర్ల రాధాకష్ణలు పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానికులకు ఇబ్బందికరంగా ఉన్న మద్యం షాపు తొలగించాలని గురువారం తహసీల్దార్ వంజాక్షికి వినతిపత్రం సమర్పించారు. నివాసాల ప్రాంతంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలగించాలని కోరారు. మచిలీపట్నం, చల్లపల్లి ప్రధాన రహదారి పక్క వైన్స్ షాప్ ఏర్పాటు చేయటంపై స్థానికుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్క ఏర్పాటుచేసిన మద్యం దుకాణం స్థానికులకు ఇబ్బందికరంగా ఉంటుందనిమరో ప్రాంతానికి తరలించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న గృహిణిలు వివిధ పనులపై బజారుకు వెళ్లి రావాలంటే భయపడే పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో విశ్రాంత ఉద్యోగి రాయపాటి రాధాకష్ణ, యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా ఉన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ వనజాక్షి, ఎస్ఐ సుబ్రహ్మణ్యం

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలంలో ఇసుక రీచ్‌లు లేవనీ, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చల్లపల్లి తహశీల్దార్ డి. వనజాక్షి తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఎస్ఐ ఎస్‌బివి సుబ్రహ్మణ్యంతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్‌ల నుంచి మాత్రమే ఉచిత ఇసుకను తీసుకు వెళ్లాలన్నారు. చల్లపల్లి మండలం సీఆర్ జడ్ పరిధిలో ఉండటంతో ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవన్నారు. ఎడ్లబండ్లతో సైతం ఇసుక రవాణా చేసేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఘంటసాల మండలం శ్రీకాకుళంలో ఇసుక రీచ్ గుర్తించారనీ, త్వరలో అక్కడ ఏర్పాటుచేసే స్టాక్ పాయింట్ నుంచి మాత్రమే ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సీఆర్ జెడ్ పరిధిలో ఇసుక తవ్వకాలకు పాల్పడితే కఠినతరంగా వ్యవహరిస్తామన్నారు. సమావేశంలో ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్ ఉన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్యనారాయణ హెచ్చరించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు కాలేజీ రోడ్డు సెంటర్లో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్, ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. అలాగే వాహనాలను అతివేగంగా నడపటం, ఇద్దరికంటే ఎక్కువగా వాహనాల మీద ప్రయా ణించటం, అధిక హారన్ సౌండ్ చేస్తూ వాహనాలు నడిపితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మెండు సాంబశివరావు, సిబ్బంది ఉన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నవంబర్ 22, 23 తేదీల్లో ఖతార్ దేశంలో జరిగే ప్రపంచ 9వ తెలుగు సాహితీ సదస్సుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాదు ఆహ్వానం లభించింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షులు వంగూరి చిట్టెన్ రాజు ఆహ్వానం పలికారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆంధ్ర కళావేదిక దోహా ఖతార్ సంయుక్త ఆధ్వర్యంలో ఖతార్ దేశ రాజధాని దోహా నగరంలో డిపిఎస్ మోనార్క్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో ఈ తొమ్మిదవ ప్రపంచ తెలుగు సాహితీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఈ సాహిత్య సదస్సుకు అతిథిగా విచ్చేసి తెలుగు భాషా సాహిత్యాల ఆవశ్యకత మీద అమూల్యమైన సందేశాన్ని వినిపించమని కోరుతూ చిట్టెన్ రాజు ఆహ్వానం పలికారు.

డల్లాస్‌లో యార్లగడ్డకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : రెండు వారాల పర్యటన నిమిత్తం అమెరికా వెళ్ళిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు అమెరికాలోని డల్లాస్‌లో ఘన స్వాగతం లభించింది. మంగళవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయం నుంచి అమెరికా బయలుదేరి వెళ్లిన ఆయన 17 గంటల ప్రయాణం అనంతరం అమెరికాలోని డల్లాస్ ఫోర్ట్ వర్త్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి తొలిసారి అమెరికా చేరుకున్న ఆయనకు ఎన్నారై టిడిపి నాయకులు, కార్యకర్తలు, తానా ప్రతినిధులు, యార్లగడ్డ అభిమానులు, ఎన్‌ఆర్ఐ తెలుగుయువత (డల్లాస్)నాయకులు పూలమాలలతో, పుష్ప గుచ్చాలు అందించి వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు.



కెయులో రెండోరోజు నాక్ బృందం పర్యటన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో గురువారం నాక్ బృందం పర్యటించింది. నాక్ చైర్ పర్సన్ విసిఎన్‌కె లోకనాథ్‌కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ రీచా మదాన్, మెంబెర్స్ ప్రొఫెసర్ సంజీవ్‌కుమార్ శర్మ, ప్రొఫెసర్ సందీప్ డియోటా, ప్రొఫెసర్ ప్రకాష్ చంద్ర ప్రధాన్, ప్రొఫెసర్ సుప్రతిమ్ రాయ్, డైరక్టర్ హేమంత్ దేశముక్ ల బృందం రెండవ రోజు యునివర్సిటీలోని వివిధ విభాగాలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. లైబ్రరీ లోని పుస్తకాలను, రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆర్ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ శోభన్ బాబు,రెక్టార్ బసవేశ్వరరావు, యునివర్సిటీలోని వివిధ విభాగాది పతులు,ప్రొఫెసర్లు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-గన్నవరం : గత ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్టు, రీసర్వేలో జరిగిన తప్పులను సరిదిద్దటానికే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ శాఖ ద్వారా గ్రామ సభలు నిర్వహిస్తోందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గురువారం సాయంత్రం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్‌లో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభను నిర్వహించి రైతుల దగ్గరనుంచి సూచనలు, సలహాలు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కష్ణాజిల్లాలో రీసర్వే పూర్తయిన 21 మండలాల్లో 290 గ్రామాలకు సంబంధించి తప్పులు సరిదిద్దటానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ రెవిన్యూ గ్రామసభలను నిర్వహిస్తు దన్నారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ సిహెచ్. ఫణికుమార్, విఆర్వో జి.సీమెను, గ్రామ సర్వేయర్ కాకుల సుష్మ, గ్రామ టి.డి.పి అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు గోపాలం జయ సొంత ఖర్చులతో 4000 రూపాయలు ఖర్చు చేసి పదవ తరగతి చదువుతున్న 26 మంది విద్యార్థులకు సోషల్ స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈస్టడీ మెటీరియల్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు గోపాలం జయని ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాల్ అభినందించారు. పాఠశాల విద్యార్థులతో పాటు, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అందరు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

పంటల బీమా నమోదుకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా వ్యాప్తంగా రైతులను పంటల బీమాలో నమోదు చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి రవికాంత్ కు సూచించారు. గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ రాష్ట్ర సచివాలయం నుండి రబి 2024-25 పంటల బీమా నమోదుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో నగరంలోని కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ డికే బాలాజీ పాల్గొన్నారు. కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్లు వ్యవసాయ సహాయకులకు పంటల బీమా పై అవగాహన కలిగించి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోసంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, కెడిసిసి సీఈవో శ్యాం మనోహర్, వ్యవసాయ శాఖ డిడి మనోహర్, ఏడి మణిధర్, సిపిఓ గణాంక అధికారి పద్మజ పలువురు క్షేత్రస్థాయి ఏడీలు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

బిసి హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోని బీసీ వెల్ఫేర్ కాలేజ్ హాస్టలును గుడివాడ జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎం సుధారాణి గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యతో పాటు పాడైన టాయిలెట్స్ డోర్లను పరిశీలించారు. వెంటనే దాతల సహకారంతో ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ ఎన్ వి సత్యనారాయణ, హాస్టల్ వార్డెన్ జి చిరంజీవి పాల్గొన్నారు.



తాండవ కృష్ణ మృతికి సంతాపం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘ ప్రముఖుడు వరదా తాండవ కృష్ణ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం తెలిపారు. ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి సుదీర్ఘకాలంగా తాండవకష్ణ విస్తత కషి చేశారన్నారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు తనవంతు కషి చేశారన్నారు. తనకు చిరకాలంగా పరిచితుడైన తాండవకృష్ణ మృతి వార్త ఆవేదన కలిగించిందన్నారు. తాండవకృష్ణ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.





జ్యోత్స్న జ్ఞాపకాలతో...


విద్యాఖన్నా


విజయలక్ష్మి


రాజేంద్రప్రసాద్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న చిత్రకారుడు గిరిధర్


సిద్ధార్థ విద్యార్థుల కళారూపాల ప్రదర్శన

ఎంబి విజ్ఞాన కేంద్రంలో గురువారం "జ్యోత్స్న జ్ఞాపకాలతో..." కార్యక్రమం జరిగింది. ఆమె జ్ఞాపకాలను పంచుకునేందుకు ఎంబివికె, అమరావతి బాలోత్సవం, సేఫ్, ఐద్వా, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు, పిఒడబ్ల్యు, తరుణితరంగాలు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జన శిక్షణా సంస్థాన్, స్పృహోప్తి ఆర్గనైజేషన్, భారత మహిళా మండలి, నిర్భయ కాంత్రి మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.


రమాదేవి


పద్మ


అక్కినేని వనజ


ఒ.శాంతిశ్రీ








పి.మురళీకృష్ణ


గోళ్ల నారాయణరావు

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహిళలు కేన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని అమెరికన్ అంకాలజీ వైద్య నిపుణురాలు డాక్టర్ అనీల పాటిబండ్ల అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్, అమెరికన్ అంకాలజీ సంయుక్త ఆధ్వర్యంలో అంబాపురం గ్రామంలో రొమ్ము కేన్సర్‌పై స్థానిక మహిళలకు అవగాహనా సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనీల మాట్లాడుతూ మారుతున్న జీవన శైలితో పాటుగా కొన్ని జన్యుపరమైన అంశాల కారణంగా చాలా వరకూ క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయన్నారు. క్యాన్సర్‌ను ముందుకు గుర్తించినట్లయితే చక్కని వైద్యంతో దానిని నివారించేందుకు అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.



పోలియోపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లోన రోటరాక్ట్ క్లబ్, హాబీస్ క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పోలియో దినోత్సవంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కన్వీనర్లు డాక్టర్ పి.నరేష్, ఏ. రమాదేవి, శ్రీకాంత్ రెడ్డి, నవీన్‌కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులు పోలియో నిర్మూలన నినాదాలతో కళాశాల పరిసర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పతంజలి శాస్త్రి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ క్లబ్ ప్రసిడెంట్ అర్షిత్, వైస్ ప్రెసిడెంట్ అచ్యుత పాల్గొన్నారు.



వరద బాధితులను ఆదుకునే వరకు పోరాటం

సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు



ప్రజాశక్తి-వన్‌టౌన్: బుడమేరు వరద వచ్చి 54 రోజులు గడిచినా నేటికీ వరద బాధితులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సహాయం అందలేదని, వారికి న్యాయం చేసే వరకూ వారి తరపున పోరాటం చేస్తామని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటికీ 40 శాతం మందికి పైగా వరద బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందలేదన్నారు. వరద సహాయం అందని వారు కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తే చాలామంది వరద బాధితులు దరఖాస్తు చేసుకుంటే వాటిని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కార్యాలయాల చుట్టూ తిప్పుతూ సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. విచారణ జరపకుండా కాలయాపన చేయటం ఏమిటని ప్రశ్నించారు. వరద బాధితుల సహాయం విషయంలో ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందన్నారు. చిత్తశుద్ధి ఉంటే రీ ఎన్యుమరేషన్ చేయాలని, గ్రామసభలు వార్డుల్లో నిర్వహించి పారదర్శకంగా విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశ్చిమంలోని ఎనిమిది డివిజన్లలో వరద సహాయం అందని వారి వివరాలు సేకరించిన పత్రాలను చూపించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ సిపిఎం నాయకత్వంలో ఈ నెల 25వ తేదీ భవానీపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, పశ్చిమ సిటీ సభ్యులు కె.సూరిబాబు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-వన్‌టౌన్

రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో నాయి బ్రాహ్మణులను కూడా సభ్యులుగా నియమించనున్నట్టు క్యాబినెట్ సమావేశాలు నిర్ణయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. అధికారంలోకి వచ్చి వంద రోజులు కూడా గడవకుండానే కేశఖండన శాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కనీసం టికెట్ రూ.40కు పెంచడం, నెలకు కనీసం రూ.20 వేలు అందే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న అభిమానం తెలుస్తోందని సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య వ్యాఖ్యానించారు.

ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన ఉచిత ఇసుక విధానం అమలు గాక, పనుల్లేక భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉండే దుస్థితి నెలకొందని, దీన్ని నుంచి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు తెలిపారు. కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ఎక్కడా ఉచిత ఇసుక అందటం లేదని, ట్రాక్టర్ ఇసుకను రూ.7 వేల నుండి రూ. 8 వేలకు కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. మాఫియా చేతుల్లోనే అనధికారికంగా ఇసుక లావాదేవీలు సాగుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా పస్తులు ఉంటున్న భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలంటే ఉచిత ఇసుక విధానాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. 1214 జిఓను రద్దు చేయాలని, సంక్షేమ పథకాలను అమలు చేయించే విధంగా సంక్షేమ బోర్డును పని చేయించాలని, జిల్లాలో ఇసుక క్వారీలన్నింటినీ తెరిపించాలని, ఉచితంగా ఇసుక ఇవ్వాలని, మున్నేరు వాగుల్లో ఇసుక తవ్వకాలకు స్థానికులకు అవకాశం ఇవ్వాలని, వరద బాధితులైన బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.సుబ్బారెడ్డి, ఇ.వి.నారాయణ, సూరా శ్రీను, జానీ తదితరులు పాల్గొన్నారు.

భవనాలు, లేఅవుట్లకు అనుమతులు తప్పనిసరి : కలెక్టర్




మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ముడా పరిధిలో నిర్మించే భవనాలకు లేఔట్లకు తప్పనిసరిగా అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని భవన నిర్మాణాలు, లేఔట్ లపై దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముడా అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్లో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక సంస్థ, పెడన మున్సిపాలిటీ తో పాటు, సి ఆర్డిఏ పరిధి మినహా మిగతా మండలాలు ముడా పరిధిలోకి వస్తాయని, ఈ పరిధిలో నిర్మించే భవనాలకు, లేఅవుట్లకు అనుమతుల మంజూరు ప్రక్రియ కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. భవన నిర్మాణాలకు ప్రాథమిక అనుమతులు ఇచ్చాక ఏవైనా లోపాలు ఉంటే స్టాప్ వర్క్ ఆర్డర్ ఎలా అమలు అవుతుందో కలెక్టర్ ఆరా తీశారు. అనుమతులు పొందిన భవనాలు వారు ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నిర్మిస్తున్నారా లేదా సమగ్ర వెరిఫికేషన్ విధానం అమలు చేయాలన్నారు. అనుమతులు లేకుండా నిర్మిస్తుంటే నిబంధనల మేరకు నోటీసులు జారీ చేయడం, అవసరమైన చర్యలు చేపట్టేందుకు స్పష్టమైన విధానం అమలు చేయాలన్నారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండా లేఔట్లు వేయకూడదని, లేఔట్ నిబంధనల ప్రకారం 15 శాతం మార్టిగేజ్ , 10 శాతం ఓపెన్ స్పేస్ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, డిపిఓ జె అరుణ, ముడా ప్లానింగ్ అధికారి డి. శాంతిలత, ముడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవిశంకర్, ఐ. పద్మావతి పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి నవంబర్ ఆరవ తేదీలోపు ఓట్లు చేర్పించేందుకు దరఖాస్తులు చేసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ప్రజా సంఘాల విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేకత ఉందన్నారు. అధికార పార్టీ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించి ప్రచార రంగంలోకి దింపిందని, ఎమ్మెల్యేలు కూడా ఆ పనిలో ఉన్నారని తెలిపారు. అయితే నిరుద్యోగ యువత సమస్యలపై పనిచేసే శక్తి పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు మాత్రమే ఉందన్నారు. అదేవిధంగా ఉద్యోగులు, పేదల సమస్యల పైనసమరశీలంగా పనిచేస్తారన్నారు. అందువల్ల పట్టభద్రులందరినీ ఓట్లుగా చేర్పించడానికి ప్రజా సంఘాల నాయకులు పనిచేయాలన్నారు. డిగ్రీ పూర్తయిన, ఇంజనీరింగ్ పూర్తయిన వారందరినీ కలిసి ఓట్లకు దరఖాస్తు చేసు కోవాలని చెప్పాలన్నారు. ప్రతి ఓటు చాలా విలువైందని గుర్తించాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



నిత్యావసరాల కిట్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

వరద బాధితులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పేదలకు సాయం అందించడంలో, ఆపద సమయంలో అవసరమైన వారికి చేయుతనివ్వటంలో ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని లయన్స్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. మండలంలోని యాకమూరు సుధీర్ టింబర్స్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు సహాయంగా విడుదల చేసిన వస్తువుల కిట్ను పంపిణీ చేశారు. ప్రతి కిట్ లో దుప్పటి, తుండు, చాప, బక్కెట్ ,మగ్ తో కలిపి 5 వస్తువులు అందజేశారు. తొలి విడతగా అతిథుల చేతులమీదుగా 30 మందికి కిట్ లను పంపిణి చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూర రు ప్రెసిడెంట్ నేరెళ్ళ తేజ అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా లయన్స్ జిలా గవర్నర్ గద్దె శేషగిరి హాజరయ్యారు. క్యాబినెట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావు పర్యవేక్షణలో లయన్స్ గవర్నర్ శేషగిరి బాధితులకు కిట్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్ పి.సుభాష్ ,జిల్లాప్రతినిథులు కొల్లి.యన్. వి.రామకష్ణ, చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎన్.వి.వి.ఎస్. ప్రసాద్, రీజనల్ చైర్ పర్సన్ బండిజ్యోతి, జోనల్ చైర్ పర్సన్,యం.డి.ఇస్మాయిల్, స్థానిక క్లబ్ సెక్రటరి నెల్లి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో 'త్రివేణి' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : వ్యాసరచన పోటీలలో త్రివేణి విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించడం గొప్ప విషయమని త్రివేణి స్కూల్ డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ అన్నారు. గురువారం స్థానిక త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఈనాడు నిర్వహించిన వ్యాసరచన పోటిలలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శివశంకర్ మాట్లా డుతూ తమ పాఠశాలలో ఈనాడు అధ్వర్యంలో అంతర్జాయంగా వినియెగల లాభ నష్టాలుపై, సామాజిక మాధ్యమాల ప్రభావం అంశంపై సామాజిక వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. పి.వేదశ్రీ, బి.స్నేహజ, ఎన్.దేవిశ్రీలు ప్రథమ, ద్వితీయ, తృతయ బహుమతులు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న త్రివేణి శంకర్

వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్బాబు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక య్యారు. ఈనెల 27వ తేదీన హైదరాబాద్ చిక్కడపల్లిలో హెూప్ స్వచ్ఛంద సంస్థ, సింధు ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మొట్ట మొదటి హెూంశాఖ మంత్రి ,మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో ఈ పురస్కారాన్ని .అందుకో నున్నారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యా యులు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

అవనిగడ్డ నుండి శైవక్షేత్రాలకు బస్సు సర్వీసులు : డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాబోవు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి భక్తుల సౌకర్యార్థం ప్రముఖ శైవక్షేత్రాలకు పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడపను న్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి శని, ఆదివారాలలో పంచారమాల అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలను ఒకేరోజు దర్శించుకునే విధంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేస్తు న్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రయాణికులు భక్తులు సమూహంగా వెళ్ళుట కొరకు వారికి అనుకూలమైన తేదీలలో అనుకూలమైన దేవాల యాలను సందర్శించే విధంగా స్పెషల్ టూర్ ప్రోగ్రామ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవనిగడ్డ డిపో నుండి కార్తీక మాసం మొత్తం ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి అవనిగడ్డ నుండి శ్రీశైలం వరకు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు నడపనున్నట్లు చెప్పారు. అదేవిధంగా శబరిమలైకు కూడా బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నష్టపరిహారం ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలువకు దాళ్వా పంటకు నీరు ఇప్పించాలని, 2020 సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పొలాలకే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రకి వినతిపత్రం గురువారం అందజేశారు. అలాగే ఈ సంవత్సరం ఆగస్టు సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన అన్నదాత సుఖీభవ మొత్తం ఇరవై వేల రూపాయలు రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, సిఐటియు నాయకులు మాజీటీ శ్రీనివాసరావు, బంటుమిల్లి రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, గౌరీ శెట్టి నారాయణ, కన్నారావు, గౌరిశెట్టి చిట్టోడు , కొల్లా విశ్వనాథం నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి పశుగణన : కలెక్టర్


ప్రజాశక్తి కలక్టరేట్(కృష్ణా) : ఈనెల 25వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో పశు సంపద లెక్కింపు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రకటించారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ విసి హాలులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21వ అఖిలభారత పశుగణన గోడ పత్రాలు, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 25వ తేదీ నుండి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బందిచే పశు సంపద లెక్కింపు కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ఇందుకు గాను 216 మంది ఎన్యూమరేటర్లు, 46 మంది సూపర్వైజర్లను నియమించామన్నారు. ప్రతి ఇల్లు, వ్యాపార సంస్థలు, దేవాల యాలకు తిరిగి పశు సంపదను నమోదు చేస్తారన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్ 2000 నుంచి 3000 గహాలను తిరిగి పశుగణన నిర్వహిస్తారన్నారు. జిల్లాలో గ్రామ ప్రాంతాల్లో దాదాపు 4,18,831, పట్టణ ప్రాంతాల్లో 1,04,426 గహాలను తిరిగి పశుగణన అంచనా వేస్తారన్నారు. పశుసంపద లెక్కింపు 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, గతంలో 2019లో 20వ భారత పశుగణన జరిగిందన్నారు.



పశుగణన పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నష్టపరిహారం అందించాలని వరద బాధితుల వినతి

ప్రజాశక్తి-నాగాయలంక : ఇటీవల వచ్చిన వరదలకు నాగాయలంక చినకరకట్ట దిబ్బ ఇళ్లకు ప్రభుత్వ నష్టపరిహారం అందలేదని తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం బాధితులు నియోజకవర్గం వైయస ఆర్సిపి నాయకుడు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్ది చిన్నారి దష్టికి తీసుకోని రాగ మద్ది చిన్నరీ నేతత్వంలో కరకట్ట కింద వరద ప్రభావిత బాధితులు 11మంది కలసి వచ్చి తహసీల్దార్ కు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరనాథ్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.



కోడూరు గ్రామకార్యదర్శిగా శేషగిరిరావు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా బొలిశెట్టి శేషగిరిరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించిన యలవర్తి సుబ్ర మణ్యం బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి నాగాయలంక మండలంలో కార్యదర్శిగా పని చేస్తున్న జరుగు పవన్ కోడూరు ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం శేషగిరిరావు పులిగడ్డ నుంచి కోడూరుకు బదిలీపై వచ్చి ఇంచార్జ్ బాధ్యతలు తీసుకోవడంతో పవన్ సొంత స్థానానికి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది శేషగిరిరావు కు అభినందనలు తెలియజేశారు.



ఘనంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సంత రోడ్లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఐక్యరాజ్య సమితి ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, పాఠశాల ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ, వైపిసి ప్రసాద్, జంగం మోహన్ రావు, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, నవాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద పరిహారం కోరుతూ ముట్టడి



ప్రజాశక్తి-కంచికచర్ల: వరద నష్టపరిహారం అందించాలని కోరుతూ కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన బాధితులు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. గత నెలలో కష్ణానది వరదకు చెవిటికల్లు గ్రామం పూర్తిగా ముంపుకు గురైంది. రెండు రోజుల పాటు వరదకు సుమారు రెండు వేల కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. అయితే అధికారులు రెన్యమరేషన్ చేయడంలో ఉదాశీనంగా వ్యవహరించటం వల్ల పరిహారం జాబితాలో మండలం గుర్తించబడలేదు. దీంతో ప్రభుత్వ సాయం బాధితులకు అందలేదు. విజయవాడ ఎంపి, స్థానిక ఎమ్మెల్యే వరద బాధితులకు పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడచినా నేటికి బాధితులకు న్యాయం జరగలేదు. దీంతో బాధిత మహిలలు ఆందోళన బాట పట్టారు. నష్ట పరిహారం అందించాలని నినాదాలు చేశారు. తహశీల్దార్‌కు తమ గోడు వెళ్లిబుచ్చారు. నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపామని తహశీల్దార్ జాహ్నవి బాధితులకు తెలిపారు.



కులగణనపై పోరాటం ఉధృతం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కులగణనపై తమ పోరాటం ఇక తీవ్రం తరం చేయడానికే నిర్ణయించుకున్నామని, ఇందులో భాగంగా పార్టీ బీసీ సంఘాలతో కలిసి సమన్వయ కమిటీ ఏర్పాటు చేశామని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం విజయవాడలోని బీసీ సంఘాల సమన్వయ కమిటీ ఏర్పాటు సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అటు తెలంగాణాలో బీసీల డిమాండుకు తలొగ్గి ప్రభుత్వం కులగణనపై చర్యలకు ఉపక్రమించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చర్యలు తీసుకోవడంలేదన్నారు. అందుకే ఇక కులగణన ఉద్యమరూపం దాల్చే విధంగా వాడవాడలా, గ్రామశతిలో సమన్వయ కమిటీల ద్వారా పోరాటాలను రూపొందిస్తున్నామని అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి మాట్లాడుతూ బీసీ సమన్వయ కమిటీ , బహుజన సమన్వయ కమిటీ ఇకపై కలిసి పనిచేస్తాయన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన అన్ని విషయాలను నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను



చేరుకోవాలని జిల్లా లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్ ఎ.శరాబందిరావు అన్నారు. గురువారం 59వ డివిజన్ ఎం.కే. బేగ్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఉర్దూ మీడియం విద్యార్థినులకు స్కాఫ్స్ (మక్న)లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కాఫ్స్ దాత ఎం.ఎస్. ఇమామ్ బాషా అధ్యక్షత వహించగా క్లబ్ ప్రెసిడెంట్ పి.వి.హనుమంతరావు మాట్లాడారు. కూచిపూడి నృత్యం చేసిన ఇద్దరు విద్యార్థినులకు క్లబ్ డైరెక్టర్ ఎ.బాలాజీ నగదు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.నాగరాజు, కోశాధికారి సి.రూప్‌నాథ్, జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ షేక్ అబ్దుల్ రషీద్, క్లబ్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు, విద్యా కమిటీ ఛైర్మన్ సంధ్యారాణి పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-మైలవరం: గ్రామాల్లో జరిగే రెవెన్యూ గ్రామ సభలను



సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని టీ గన్నవరం గ్రామంలో గురువారం రీ సర్వే భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించి దరఖాస్తులిస్తే పరిశీలించి పరిష్కరించటం జరుగుతుందన్నారు.

ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలి

ప్రజాశక్తి-మైలవరం: ఉద్యోగులకు ఇంటీరియర్ రిలీఫ్ (ఐఆర్) 30 శాతాన్ని వెంటనే ప్రకటించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన



కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, కోసూరి రాజశేఖర్ డిమాండ్ చేశారు. పిఆర్‌టియు పత్రికా ప్రధాన సంపాదకులు గడ్డం నారాయణరావు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చంద్రగూడెం, చిలుకూరివారిగూడెం, మైలవరం బాలికోన్నత, మరుసు మల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పుల్లారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోలా రాఘవరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షేక్ యూసఫ్, మైలవరం మండల అధ్యక్షులు పి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు సభ్యత్వం ఇవ్వాలి : చలసాని

ప్రజాశక్తి-తిరువూరు: పాలు సరఫరా చేసే రైతుల ప్రయోజనాల లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తుందని యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని కాకరలో పాల ఉత్పత్తిదారుల సమావేశం జరిగింది. పాలు పోస్తున్న తమకు సభ్యత్వం ఇవ్వటం లేదని, పాల సొసైటీ ఎన్నికల్లో ఓటు వేయటం లేదని పలువురు రైతులు ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో పాలు పోస్తున్న ప్రతి రైతుకు సభ్యత్వం ఇవ్వాలని లక్ష్మీపురం పాల శీతల కేంద్రం మేనేజర్ సాంబశివమూర్తి కి ఆదేశాలు ఇచ్చారు. ఇతర డైరీల కంటే అన్ని విధాల కష్ణా మిల్క్ యూనియన్ కారణమన్నారు. నాణ్యమైన పాలు పోస్తే మంచి ధర వస్తుందని వినియోగదారులకు సంతృప్తి కలిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



ఆంజనేయులు సూచించారు. పాడి గేదెలకు అవసరమైన దాన, వైద్య సేవలు సైతం యూనియన్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్ట్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ, క్లస్టర్ మేనేజర్ సూపర్వైజర్ ప్రసాదరావు, వేతన కార్యదర్శి రామారావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు తాళ్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చిలుకూరువారిగూడెం విద్యార్థినులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రధానోపాధ్యాయులు వి.నారాయణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీన జగ్గయ్యపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ సెలక్షన్స్‌లో తమ పాఠశాలకు చెందిన కోటిపల్లి స్రవంతి అండర్ 17, దుర్గం మధు అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

వాహనం కొనుగోలుకు విరాళం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మునకుల్ల రోడ్డులో స్వర్గపురి నిర్మాణం చేపట్టిన తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం (తోసా) సభ్యులకు ఆర్యవైశ్య ప్రముఖులు, న్యాయవాది, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కంచర్ల ముత్య ప్రసాద్ తండ్రి రాజారావు జ్ఞాపకార్థం స్వర్గపురికి వాహన నిమిత్తం రూ. లక్ష విరాళాన్ని చెక్ రూపంలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజారావు భార్య భారతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐక్యరాజ్యసమితి దినోత్సవం

ప్రజాశక్తి-విస్సన్నపేట: ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక శ్రీశ్రీ పాఠశాలలో విద్యార్థులు యుఎన్ఒ ఆకారంలో ఐక్యరాజ్యసమితి ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భ:గా పాఠశాల నిర్వహకులు శ్రీ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ యుద్ధాలను నివారించడం, ప్రపంచ శాంతిని నెలకొల్పడం, దేశాల మధ్య ఐక్యతను తీసుకురావడమే లక్ష్యంగా 1945 అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి ఏర్పాటైందన్నారు.



చోరీ సొత్తు రికవరీ చేయాలని వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల: చోరీకి గురైన సొత్తును రికవరీ చేసి న్యాయం చేయాలని బాధితుడు సిపి రాజశేఖరబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న శ్రీ వాసవి జ్యువెలర్స్‌లో గుర్తుతెలియని దుండగులు షాపు తాళాలు పగలగొట్టి 350 గ్రాముల బంగారం, 10 కిలోల వెండి, మూడు లక్షల నగదును దోచుకువెళ్లారు. దొంగతనం జరిగిన రోజున పోలీసులు హడావిడి చేశారు తప్ప ఆ తర్వాత ఈ కేసు గురించి పెద్దగా పట్టించుకోకపోవడంతో ఇంతవరకు దొంగలు దొరకలేదు. జ్యువెలరీ షాపు యజమాని జూలూరు సురేష్ కుమార్ అప్పటినుండి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఆరు నెలలు దాటినా కేసులో నిందితులను పట్టుకోకపోవడంతో గురువారం కంచికచర్ల వచ్చిన సిపికి వినతిపత్రం అందజేశారు. త్వరలో దొంగలను పట్టుకుని న్యాయం చేస్తానని ఆయన హామీనిచ్చారు.



కాపుసారా స్వాధీనం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : మండల పరిధిలోని అన్నేరావుపేటలో కాపుసారా అమ్మకాలు, తయారీదారులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. తండాలోని భరోత్ కనక అనే మహిళ దగ్గర పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒక హీరో హోండా గ్లామర్ బండి మీద 8 లీటర్ల సారా రవాణా చేస్తున్న కూనపు రాజుపర్వ గ్రామానికి చెందిన నాగయ్య, విస్సన్నపేట మండలం చంద్రుపట్ల తండాకు చెందిన దాసులను అరెస్ట్ చేసి మైలవరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు.

ఖాసింసాహెబ్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాసిం సాహెబ్ తమిళనాడులోని అన్నామలై విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన 86వ స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండా హైదరాబాద్‌లో షేక్ ఖాసింసాహెబ్‌ను అభినందించారు. ఖాసింసాహెబ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.



గంజాయి విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి-మైలవరం: జల్సాలకు అలవాటు పడి బైకులు దొంగతనం చేసి ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ఏజెన్సీలో వాటిని అమ్మి అక్కడ నుంచి గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ డబ్బుకు అమ్ముకుంటున్న ఏడుగురిని పోలీసులుఅరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఏసీపీ వై.ప్రసాదరావు విలేకరులకు వివరాలు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనలపై ఏసీపీ నేతృత్వంలో సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుధాకర్ సిబ్బంది కలసి



అందిన సమాచారం మేరకు తిరువూరు రోడ్ లోని హెచ్పీసీఎల్ పైప్ లైన్ కు సంబంధించిన కాదోటిక్ సంరక్షణ స్టేషన్ నెంబర్ 18, మైలవరం సమీపంలోని నందనవనం టౌన్షిప్ వెంచర్లో పాడైపోయిన రేకుల షెడ్డు దగ్గర గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 1.3 కిలోల గంజాయి, దొంగిలించిన 8 బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిలో ఇద్దరు మైనర్లు ఉన్నారన్నారు. వీర్ని విచారించగా ఈ గంజాయి కి సంబంధించి మరికొందరు తప్పించుకు తిరుగుతున్న వ్యక్తులతో కలిసి బైకులు దొంగలించి ఏజెన్సీ ప్రాంతాల్లో కిముడు శంకర్కు అమ్మి శంకర్ వద్ద గంజాయిని కొని అర్బన్ ప్రాంతాలకు తీసుకువచ్చి చిన్న చిన్న పొట్లాలుగా కట్టి ఎక్కువ డబ్బుకు విక్రయిస్తూ ఆ డబ్బులతో జల్సాలు చేస్తూ, గంజాయి సేవిస్తూ మత్తులో తేలుతున్నారన్నారు. గంజాయి కి సంబంధించి ఎంతటి వ్యక్తులైన అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సీఐ చంద్రశేఖర్, ఎస్సై కే సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పేరుతో మోసం : కాంగ్రెస్

ప్రజాశక్తి-గుడివాడ : కాంగ్రెస్‌ను బలోపేతం చేసి ప్రజలకు మేలైన పాలన అందిస్తామని కృష్ణాజిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ అన్నారు. గురువారం స్థానిక వడ్డాది చార్టిబుల్ ట్రస్టులో గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డాది రాజేష్ అధ్యక్షతన జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా అధ్యక్షుడు గొల్లు కృష్ణ, జిల్లా ఇన్‌చార్జి మర్రీడి బాబ్జి, ప్రధాన కార్యదర్శి ముప్వ మోహన్‌రావులు పాల్గొని మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ ఫణి భూషణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సదర్ల నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రీడి బాబ్జి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ పాల్గొని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచనలు సలహాలు అందించారు. కాంగ్రెస్ పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనేకుల మురళీ మోహన్‌రావు ఎన్నుకొన్నారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువలేనిదని, కార్యకర్తలంతా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని గొల్లుకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ముప్వ మోహన్‌రావు, వెలిసెల సుబ్రహ్మణ్యం, కిలారు వెంకటరత్నం, మహమ్మద్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడులో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



ప్రజాకవి ఆరుద్రకు నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని వడ్లమన్నాడు శివారు కొండిపాలెం వద్ద సిపిఎం సానుభూతి పరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాకవి, పరిశోధకులు ఆరుద్ర చిత్రపటానికి ఎమ్.రేణుకారాజు పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం సిపిఎం మండల బాధ్యులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని అన్నారు. నవంబర్ 1 నుండి జరిగే సిపిఎం ప్రచార వారోత్సవాన్ని, నవంబర్ 7-15 మధ్య ఆందోళన వారోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం సానుభూతిపరులు కటికల యాకోబు, ఎమ్.రేణుకారాజు, వ్యవసాయ కార్మిక సంగం సభ్యులు ఎండి.మస్తాన్ వలి, పాండే కామేశ్వరరావు, ఉయ్యురు నాగేశ్వరమ్మ, పండే అమలేశ్వరమ్మ, మోదుగుమూడి పద్మ పాల్గొన్నారు.


చీరలు వేలం నిర్వహిస్తున్న దృశ్యం

వేలంపాటలో రూ. 40 వేల ఆదాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఉన్న లంకమ్మ అమ్మవారికి భక్తులు మొక్కుబడుల ద్వారా సమర్పించిన ఘటం బిందెలు, చీరలు విక్రయించటం ద్వారా ఆలయానికి రూ 40 వేల 275 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో ఘటం బిందెలు చీరలు వేలంపాట నిర్వహించారు. చీరలకు రూ 30,425, ఘటం బిందెలకు రూ.7850, ధాన్యానికి రూ 2000 రూపాయలు మొత్తం 40, 275 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ మచిలీపట్నం డివిజనల్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ వేలం పాటలో ఆసాధులు ఆలయ సిబ్బంది దామెర్ల ఏడుకొండలు, సామ్రాజ్యం, ఈ కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు కూనపరెడ్డి నాని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం పరీక్ష విభాగం పరిధిలో బుధవారం నుండి నిర్వహిస్తున్న బిఈడి ,స్పెషల్ బీఈడీ కోర్సు నాల్గవ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి గురువారం విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి డా. పి వీర బ్రహ్మచారి వివిధ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయా కళాశాలలు నిబంధనలు సంతృప్తిగా పాటించడంపై ఆయా కళాశాలల ప్రధాన ఆచార్యులను ఆయన ప్రశంసించారు. సుమారు 95 శాతం పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు అయినట్లు ఆయన తెలిపారు. ఆకస్మిక తనిఖీ బందాలు కూడా వివిధ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు.

ఎంఎల్‌సి ఎన్నికల ఓట్లు నమోదు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి సెంటర్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి ఎమ్మెల్సీ ఓట్ల దరఖాస్తులు స్వీకరించారు. మోపిదేవి ఎంపీపీ రావి దుర్గావాణి తమ ఓటు దరఖాస్తును వెంకట్రామ్ కు అందించారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి మద్దతుతో అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ఘన విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు, సీడీసీ మాజీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, ఎమ్మెల్సీ ఓట్ల నమోదు నియోజకవర్గ పరిశీలకులు రావి రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుపై సమావేశం

ప్రజాశక్తి-అవనిగడ్డ : సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డ లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో టిడిపి సభ్యత్వ నమోదు పై సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణరావు మాట్లాడుతూ కూటమి ఐక్యతను 20 ఏళ్ల పాటు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశీల స్వర్ణలత, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, మోపిదేవి, చల్లపల్లి, ఎంపీపీలు రావి దుర్గా, వాణి కోట, విజయ రాధిక, టిడిపి ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

మండలి వెంకట్రామ్‌కు పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, నియోజకవర్గ యువ నాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ సాయి సుప్రియ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు అవనిగడ్డలోని వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. గురువారం కూటమి నాయకుల సమక్షంలో వెంకట్ రామ్ సాయి సుప్రియ దంపతులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మతి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బం డే కనకదుర్గ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బం డే రాఘవ పాల్గొన్నారు

టెక్నికల్ అసిస్టెంట్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కంకిపాడు : ఖరీఫ్ సీజన్-2024కు సంబంధించి (5 నెలలు లేదా ఖరీఫ్ సీజన్ ముగింపు వరకు) టెక్నికల్ అసిస్టెంట్‌లుగా పని చేయుటకు అర్హులైన డిగ్రీ పూర్తి చేసిన (సైన్స్ సబ్జెక్ట్ గా కలిగిన వారికి ప్రాధాన్యత) అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కంకిపాడు తహసీల్దార్ తెలిపారు. ఎటువంటి ఇంటర్వ్యూలు ఉండవని, కేవలం మెరిట్ పై మాత్రమే అభ్యర్థులు ను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జీత భత్యాలు ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం సంబంధిత సొసైటి వారికి ధాన్యం కొనుగోలు కొరకు ఇచ్చు కమీషన్ నుండి చెల్లింపు చేస్తారన్నారు. కంకిపాడు మండలంలో కుందేరు, కోలవెన్ను, ఉప్పలూరు, కంకిపాడు, గొడవర్రు, మంతెన గ్రామా లకు నియామ కాలు జరుగుతాయన్నారు. అర్హత గల అభ్య ర్థులు పూర్తి వివరాలతో మండల తహశీల్దారు వారి కార్యాల యంలో ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఇసుక తవ్వకాల్లో యంత్రాలకు అనుమతిలేదు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఇసుక తవ్వకాలు మాన్యువల్ పద్ధతిలోనే చేపట్టాలని, తవ్వకాలకు జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి ఎలాంటి అనుమతులు లేవని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వాహన రవాణాదారులకు స్పష్టం చేశారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లోని 'మీకోసం' సమావేశపు మందిరంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఇసుక తవ్వకాలపై రవాణా దారు లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ఇసుక రీచ్‌ల్లో జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి వీల్లేదని, కేవలం మనుషులతో (మాన్యు వల్) తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఉదాసీనత ఉండదని, నిబంధన లను ఉల్లంఘించిన వారి యంత్రాలను సీజ్ చేసి ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ఇదే విషయాన్ని ఇతర రవాణాదారులకు సమాచారం అందించాలని సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ, పక్కన ఎస్‌పి, జెసి

రైతాంగాన్ని ఆదుకోవాలి : తన్నీరు

ప్రజాశక్తి-వత్సవాయి: ఇటీవల కాలంలో వరదల్లో కోతకు, ఇసుక మేటకు గురైన పొలాలకు ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం ఇవ్వాలని వైసిపి నియోకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మండలంలోని పాతవేమవరం, కొత్త వేమవరం, ఆలూరుపాడు లింగాల తదితర గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. వరదలకు తువ్వకాలవకు గండిపడటం వల్ల ఆలూరుపాడు మీదగా పాత వేమవరం, ముచ్చింతాల, అనిగండ్లపాడు గ్రామాల్లో పంట నష్టం జరిగితే కొంతమందికే పరిహారం ప్రభుత్వం పరిహారం ఇచ్చిందన్నారు. పొలాలు కోతకు గురై ఐదు నుంచి పది అడుగుల ఎత్తులో ఇసుక మేటలు వేయడం వల్ల రైతులు పంట వేసుకోవాలంటే ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే ఎకరానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, వత్సవాయి ఎంపీపీ రమాదేవి-తిరుపతిరావు, పెనుగంచిప్రోలు జడ్పిటిసి పూట్ల నాగమణి, వత్సవాయి జడ్పిటిసి ఏసుపోగు దేవమణి, ఎంపీటీసీలు కాకాని స్రవంతి-హరి, యమ్.శివకృష్ణ, లోకేష్, సర్పంచ్లు పొపినేని వెంకటేశ్వర్రావు, జక్కులూరి శ్రీనివాసరావు, నగేష్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి పాల్గొన్నారు.

పారిశుద్యం మెరుగుదలకు చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణంలో శానిటేషన్ మెరుగుదల చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని 22,31,32,33,34 వార్డులో అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావుతో కలసి కమిషనర్ బి.శ్రీనివాసరావు శానిటేషన్ నిర్వహణపై ప్రతేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శానిటేషన్ మెరుదలకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కొన్ని అనివార్య కరణలవల్ల ఇంటింటి చెత్త సేకరణ జాప్యం జరుగుతోందన్నారు. త్వరలోని వాటిని సరిచేస్తామన్నారు. సిబ్బంది విధులు నిర్వహణలో అలసత్వం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.


శానిటేషన్ పరిశీలిస్తున్న కమిషనర్


మాట్లాడుతున్న సినీనటుడు కిరణ్ అబ్బవరం

విజయవాడలో 'క' ట్రైలర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడలో 'క' చిత్రం ట్రైలర్ విడుదల కోలాహలంగా సాగింది. తనదైన యాస డైలాగులతో హీరో కిరణ్ అబ్బవరం ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. గాంధీనగర్లోని రాజ్ యువరాజ్ థియేటర్‌లో భారీ పిరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క' చిత్రం ట్రైలర్‌ను గురువారం విడుదల చేశారు. హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ నయన్ సారిక, దర్శకుడు సుజిత్, నిర్మాత చింత గోపాలకృష్ణరెడ్డి సమక్షంలో ట్రైలర్‌ను లాంఛనంగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా తెలుగుతో పాటు తమిళ్, మలయాళం, కన్నడలో చిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు. 1970 బ్యాక్ డ్రాప్ లో జరిగిన ఒక కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారని, ఈ చిత్రంలో జాతర నేపథ్యంలో వచ్చే ఒక పాట ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుందని అన్నారు. ప్రతి సన్నివేశాన్ని దర్శకులు చాలా అద్భుతంగా తీశారని పేర్కొన్నారు. హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ తెలుగులో తాను నటిస్తున్న మొదటి చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఈ చిత్రంలో తన క్యారెక్టర్ తెలుగింటి అమ్మాయిలా ఉంటుందని ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-విస్సన్నపేట: పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా గురువారం విస్సన్నపేట స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఓపెన్ హౌస్ ప్రదర్శన కార్యక్రమం ఎస్సై రామకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న సాంకేతిక పరికరాలు, వివిధ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఈటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రధనస్సు సర్వే మెటీరియల్ ఇవ్వండి

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ

పుట్టిన దగ్గర నుండి రెండు సంవత్సరాల పిల్లల వరకు ఏ టీకాలు పెండింగ్లో ఉన్నాయో వారిని గుర్తించి, ఆగిన టీకాలను (ఇమ్యునైజేషన్) అందించేందుకు కేటాయించిన ఇంద్రధనస్సు సర్వేకి మెటీరియల్ వెంటనే సప్లై చేయాలని, లేనిపక్షంలో సర్వే నిలుపుదల చేస్తామని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల డిమాండ్ చేశారు. రాణిగారితోట సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 5వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి ఇంద్రధనస్సు సర్వే చేయాలని జిల్లా అధికారులు పిలుపునిచ్చారని, దానికి అవసరమైన మెటీరియల్‌ను సప్లై చేయలేదని చెప్పారు. ఐదు రకాల ఫార్మేట్లను ఆశ వర్కర్లకు వాట్సప్ పెట్టి, పది రోజులకు సరిపడా జిరాక్సు తీయించుకోవాలని ,లేని పక్షంలో ఆశా వర్కర్లే కొత్తగా పుస్తకం కొనుక్కుని ఫార్మేట్‌లో ఉన్న అన్ని కాలమ్స్ చేత్తో రాసి, సర్వే చేసే రిపోర్ట్ ఇవ్వాలని అధికారులు చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సర్వే చేయని పక్షంలో షోకాజ్ నోటీసులు ఇస్తామని డిఐఓ ఆశా వర్కర్లపై ఒత్తిడి చేయడం సరైనది కాదన్నారు. ఫార్మేట్ మొత్తం ఇంగ్లీషులో ఉండటంతో ఆశాలకు ఈ సర్వే మరింతగా ఇబ్బంది ఏర్పడిందని, రోజుకు 30 ఇళ్ల నుండి 80 ఇళ్ల వరకు సర్వే చేయాలని చెబుతున్నారని, ఒక్కొక్క ఇంటి వద్ద పావుగంట వరకు పడుతుందని, అధికారులు ఫీల్డ్‌కు రాకుండా ఆశ వర్కర్లే సర్వే మొత్తం పూర్తి చేయాలని చెప్పటం సరికాదన్నారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, పి.శ్రీలక్ష్మీ, జి.దయామణి తదితరులు పాల్గొన్నారు.

టాటా మోటార్స్ ట్రక్ ఉత్సవ్ ప్రారంభం



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వాహనాల తయారీలో పేరుగాంచిన టాటా మోటార్స్ దేశ్ కా ట్రక్ ఉత్సవ్‌ను టాటా మోటార్స్, స్థానిక డీలర్ జాస్పర్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా బెంజిసర్కిల్ వద్ద గల స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ వై.వి.ఈశ్వరరావు, కృష్ణాజిల్లా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమోతు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న టాటా హెవీ కమర్షియల్ వాహనాలు రానున్న రాజుల్లో మరింత చేరువగా వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ ఉత్సవ్‌లో ఆధునిక, సాంకేతికత కలిగిన ట్రక్స్, టిప్పర్లు ఈసందర్భంగా ప్రదర్శణగా ఏర్పాటుచేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ఏరియా మేనేజర్ ఎన్.భరణిధరణ్, టెరిటరీ సేల్స్ మేనేజర్ ప్రసాద్, స్టేట్ సర్వీస్ హెడ్ ఎల్.రాజేంద్ర ప్రసాద్, జాస్పర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పి.వి.సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పెథరోల్ టిహెచ్‌తో రొయ్యలకు రక్షణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రొయ్యలకు సోకే ఎంటరోసైటోజెన్ హెపటోపీనాయి (ఈహెచ్‌పీ) వ్యాధి నుంచి కెమిన్ సంస్థ తయారు చేసిన పెథొరాల్ టీహెచ్ రక్షణ కల్పిస్తుందని కెమిన్ గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ ఎం.రాజ్యలక్ష్మి, కమర్షియల్ డైరెక్టర్ డాక్టర్ సి.సుగుమార్ తెలిపారు. విజయవాడ నోవాటెల్ హోటల్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో యిఔష్ణా, ఉభయ గోదావరి, నెల్లూరు జిల్లాల్లోని రొయ్యల చెరువుల్లో చేసిన విస్తతమైన పరిశోధనలు, వాటి ఫలితాలు, రైతుల అనుభవాలను కెమిన్ రీజినల్ టెక్నికల్ మేనేజర్ డాక్టర్ వివేకానంద వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని రొయ్యల పరిశ్రమలో ఏపీ 73శాతం వాటా కలిగి ఉందని చెప్పారు. ఆక్వా రంగంలో ఈహెచ్ పీ



వ్యాధిని తమ ఉత్పత్తి పథరోల్ సమర్ధంగా ఎదుర్కొని అధిక దిగుబడులను ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యవంతమైన రొయ్యలను అందిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డవలెప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏం. రాజ్యలక్ష్మి, మార్కిటింగ్ డైరెక్టర్ గ్రిన్, రీజినల్ డైరెక్టర్ కష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే రాజగోపాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని అన్నారు.

ఐడిఎఫ్ డేటా ఆధారిత సిస్టమ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

ప్రముఖ పరిశోధనా సంస్థ అయిన ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఐడిఎఫ్) అన్ని ఆన్‌లైన్ గేమింగ్ ఫార్మాట్‌లో నైపుణ్యం గురించి తెలియచేయనున్నట్లు నిర్వాహకులు ఎస్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పరిణామాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను అందించే ఆన్‌లైన్ గేమ్‌లలో నైపుణ్యం పాత్ర చాలా తక్కువగా ఉంటుందని తెఇపారు. అనుభవం ద్వారా నైపుణ్యం ఎలా సంపాదించబడుతుందో చివరికి ఆన్‌లైన్ గేమింగ్‌లో గెలుపును నిర్ణయిస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నైపుణ్య, ఆధారిత గేమ్‌లను చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలను గుర్తించడానికి ఉపయోగడపతాయని తెలిపారు.

వాసిరెడ్డి పద్మ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై వాసిరెడ్డి పద్మ చేసిన వ్యాఖ్యలను జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఖండించారు. జగన్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు మహిళ కమిషనర్ పదవి అనుభవించి, ఇటీవల కాలంలో జగ్గయ్యపేట ఇన్చార్జిగా కావాలని అడిగినప్పుడు లేని బాధ ఇప్పుడు రాజీనామా చేయగానే జగన్‌పై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పార్టీలు మారి తమ స్వలాభం కోసం మాట్లాడటం తగదన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలు : సిపి

ప్రజాశక్తి-కంచికచర్ల: పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, ప్రజా సేవలో పోలీసు శాఖ ఉందని తెలియజేస్తూ ప్రజా భాగస్వామ్యంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు అన్నారు.. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని కంచికచర్ల ఓసి క్లబ్లో నందిగామ ఏసిపి డాక్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసులందరూ ప్రజాసేవకు అంకితం అవ్వాలన్నారు.



విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది పర్యవేక్షణలో 600 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి పోలీసులకు అండగా ఉంటామని ప్రజలు తెలియజేయడం హర్షణీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయని అటువంటి సందర్భాల్లో రక్తం అవసరం ఉన్నవారికి ఈ రక్తదాన శిబిరాలు దోహదపడతాయి అన్నారు. జనావాసాలలో మద్యం షాపులు ఏర్పాటుపై పలు అభ్యంతరాలు వచ్చినందున వాటిపై దష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిసీపి మహేశ్వర రాజు, ఏసిపి డాక్టర్ బి.రవికిరణ్, సిఐలు చవాన్, వైవిఎల్ నాయుడు, జానకిరామ్, ఎస్సై బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

500 మంది రక్తదానం

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ ఆధ్వర్యంలో కంచికచర్ల ఓసి క్లబ్‌లో గురువారం మెగా రక్తదానం శిబిరం జరిగింది. స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 500 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడి


ధ్రువపత్రాలు అందజేస్తున్న సిపి రాజశేఖర్‌బాబు

సరైన సమయంలో రక్తం లభించక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారికి చేయూత అందించేందుకు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ సిబ్బందిని, రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం ఇచ్చిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. నందిగామ రూరల్ సీఐ చవాన్ సారధ్యంలో కంచికచర్ల ఎస్సై బి.రాజు, వీరులుపాడు ఎస్సై అనిల్, సిబ్బంది రక్తదాన శిబిరానికి విస్తృత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిఐ వైవియల్ నాయుడు, జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ పాల్గొన్నారు.